# కర్త కర్మ క్రియ

ఇప్పు దతను ఇరకాటంలో పడ్డాడు. వనజ పంపిన అర్జీ కాగితాన్ని బుట్టదాఖలు చెయ్యనూ లేదు, దానిమీద చర్య తీసుకోనూ లేదు. డైరెక్టర్ జనరల్‌కి నేరుగా అర్జీ పెట్టుకుని దాని కాపీని డైరెక్టర్‌కి పంపించింది వనజ. అయితే, గత సంవత్సరం పొడుగునా వనజ చాలా అర్జీలు పెట్టుకుంది డైరెక్టర్ జనరల్‌కి-తనకి న్యాయం చేకూర్చమనీ, తనకి ఆఫీసులో డైరెక్టర్ చేతుల్లో జరిగే చిత్రహింస ఆపుచేయవలసిందనీను. ప్రతి అర్జీతోబాటూ డైరెక్టర్, గౌరీశంకర్‌కి వనజమీద కక్ష మరింత ఎక్కువైందే గాని తగ్గలేదు.

మొట్టమొదటిసారి - అంటే సంవత్సరం క్రితం వనజ ధైర్యంచేసి డైరెక్టర్ జనరల్ సారధికి తనకి జరిగిన అన్యాయాన్నంతా పూసగుచ్చినట్లు వ్రాసింది. తనకి రావలసిన ప్రమోషను తనకు రాకుండా చెయ్యటం ఇది రెండవసారి అనీ; మొదటిసారి డైరెక్టరు అతని కిష్టుడైన ఒకతన్ని పైనుంచి వచ్చిన వాణ్ణి సెలెక్ట్ చేశాడనీ, ఈసారి అతని కులం వాడని చెప్పి తనకన్న రెండేళ్లు జూనియర్ అయిన వాడిని సెలెక్ట్ చేశాడనీ, తనకున్న ఆరుసంవత్సరాల అనుభవాన్నీ కాదని అనుభవంలేనివాడిని పైకి ప్రమోట్ చెయ్యటం అన్యాయం అనీ, ఇదంతా చేసింది చాలక, తన సెక్షను మార్పించి ఆ సీనియర్ పోస్టుకి కొత్తగా సెలక్టయిన తన జూనియర్ క్రింద పనిచెయ్యమని ఆదేశించాడనీ. ఈ చర్య మానసికంగా చాలా క్రూరమయినది కాబట్టి తనకి జరిగిన అన్యాయాన్ని సరిచేయవలసిందనీ డైరెక్టర్ జనరల్‌కి వ్రాసింది వనజ.

గౌరీశంకర్ సారధిని ఏదో పనిమీద కలుసుకున్నప్పుడు "ఈ వనజ సంగతేమిటి? ఏం జరిగింది?" అని సారధి ఆరా తీశాడు. గౌ ంకర్ చాలా తేలిగ్గా కొట్టిపారేశాడు. ఆ వజకి తెలివి తేటలు శూన్యమనీ, ఏ బాధ్ త అప్పగించినా సక్రమంగా నిర్వర్తించ లేద . లేకపోతే తానుమాత్రం పరాయివాణ్ణీ జూ యర్నీ ఎందుకు సెలెక్టు చేస్తాననీ, తనే కాక సెలెక్షన్ బోర్డు అంతకీ వనజమీద సదభి ప్రా యం కలగలేదనీ చెప్పి, "సెలెక్టు కాక పో ం వనజ కర్మ! ఆ సంగతి నాకొది లెం య్యండి. నేను చూసుకుంటాను" అన్నాడు తొ క్కుండా. గౌరీశంకర్ చాలా పేరు మె న డైరెక్టర్. తెలివైనవాడూ, చురుకైన వా , ఎన్నో క్లిష్టమైన ప్రాజక్టుల్ని విజయ వం ంగా సాధించినవాడూ అని డైరెక్టర్ జన ల్ సారధికి తెలుసు. సరేనని ఊరుకు న్నా ు వనజ విషయంలో.

ళ్ళీ నెలరోజులు తిరక్కుండా వనజ దగ్గ ్నుంచి మరొక అర్జీ వచ్చింది సారధికి. అ ు నొసలు చిట్లించాడు. "నెలరోజులు తిర క్కుండా మళ్ళీ మీకు అర్జీ పెట్టుకోవలసి రా ం నా దురదృష్టం. నెలరోజులు కూడా ఆ త్త సెక్షన్‌లో నన్ను పనిచెయ్యనివ్వ కుం , నా కొత్త సెక్షన్ హెడ్‌చేత (ఇంతకు ము ు నా జూనియర్) నా పని తృప్తికరంగా లే రిపోర్టు రాయించారు, డైరెక్టర్. నేను ఇక డ చేరింతరవాత ఆరు సంవత్సరాలుగా ఒ సెక్షన్‌లో పనిచేశాను. అందులో అను భవ సంపాదించాను. మరొక సెక్షన్‌లో పని అల ంపుచేసుకోవటానికి అధమం నెలరోజు లై పట్టదా? ఈ నెలలోగానే నాపని అసం తృ ్తికరంగా ఉందని రిపోర్టు రాయించి నన మరో సెక్షన్‌కి బదిలీ చేయించటంలో సల ు ఏమైనా ఉన్నదేమో దయచేసి ఆలో చిం ండి. ఈ విధంగా నా రికార్డు పాడుచేసి నన కావాలని హింసించటం ఎందుకో దర్ చేసి విచారించవలసిందని ప్రార్థిస్తున్నాను" అని మొరపెట్టుకుంది వనజ. సారధి ఈసారి తనని కలుసుకుని మాట్లాడవలసిందని వనజకి ఉత్తరువు జారీ చేశాడు. వనజ వెళ్ళి మాట్లాడింది, సారధితో.

కొంతమంది వందిమాగధులు వెళ్ళి గౌరీశంకర్‌తో ఈ సంగతి చెప్పారు. విని, మండి పడ్డాడతను. "వెడుతుంది, వెడుతుంది, ఇవాళ డైరెక్టర్ జనరల్ దగ్గరికి వెళ్ళింది, రేపు మినిస్టర్ దగ్గరికి వెడుతుంది. దానికేం పచ్చి భోగంది" అన్నాడు కోపం పట్టలేక. ఇలా తిట్టాడని కొందరు వెళ్లి వనజ చెవిలో ఊదారు. వనజ గుండె భగభగమంది. ఆమె సీతామహాదేవి కాదు, అమాంతం అవమాన భారంతో భూమిలో కుంగిపోవటానికి! అలాగే స్థిరంగా నిలబడి మనస్సు రాయి చేసుకుంది. ఆ దెబ్బతో రాజీనామా ఇస్తుందేమో. ఒక పోస్టు అయినా ఖాళీ అవుతుందని ఆశించిన కొలీగ్స్ కొందరు నిరుత్సాహపడి, "మొండిఘటం" "సిగ్గులేదు" అని గొణుక్కున్నారు. వనజకి అన్యాయం జరిగిందని నమ్మిన ఏ కొద్దిమందో ఉన్నప్పటికీ డైరెక్టర్‌కి అప్రియులవుతారన్న భయంతో వనజకి దూరంగా ఉండేవారు కొందరు. వనజతో కలిసి కాఫీ తాగటానికి కాంటీనుకివెళ్ళే ఇద్దరు ముగ్గుర్ని పిలిచి గౌరీశంకర్ హితబోధ చేశాడు—"అది తుచ్ఛరాలు, దానితో తిరిగితే మీకు ఒరిగేదేమిటి? మీమీద నాకెన్నో ఆశలున్నాయి. శ్రద్ధగా పనిచెయ్యండి. మీకు మంచి పొజిషన్స్ వస్తాయి" అని అభయం కూడా ఇచ్చాడు.

ఏదో కొత్త ప్రాజక్టు విషయం చర్చించటానికి ఓ రోజున గౌరీశంకర్ వనజ పని చేస్తున్న సెక్షను వాళ్ళందర్నీ తన గదిలోకి రమ్మని కబురంపించాడు. వనజని చూడగానే డైరెక్టర్ ముఖం చిట్లించి, "సెక్షనంతా

అబ్బూరి ఛాయాదేవి


ఖాళీచేసివస్తే అక్కడ పనేవరు చ స్తారు. నువ్వెళ్ళి నీ పని చూసుకో'' అ న్నాడు. అందరూ తెల్లబోయారు ఆ ధోరణికి వనజ అరక్షణం నిర్ఘాంతపోయినా, అ లోనే ధైర్యం తెచ్చుకుని ''క్రొత్త ప్రాజక్ట గురించి చర్చించటానికి మా సెక్షనులో అందర్నీ రమ్మని కబురంపించారు మీరు. సెక్షనులో నేనూ ఒకర్తెనే. నేనూ ఆ ప్రాజక్టు గురించి తెలుసుకోవలసిన అవసరం ఉంది' అంది తల ఎత్తి సూటిగా గౌరీశంకర్ కళ్ళలోకి చూస్తూ.

''తెలుసుకుని నువ్వుచేసే నిర్వాకం ఏమీ లేదు. నేను వెళ్లమంటున్నాను—వెళ్ళు'' అన్నాడు గౌరీశంకర్. కోపంతో అతని గొంతూ అతని చేతి వేళ్ళూ వొణికాయి. వనజ మరింత ధైర్యం తెచ్చుకుంది. ''నేను వెళ్లను'' అంది మొండిగా. డైరెక్టరు మరింత కోపంతో గుప్పెళ్ళు బిగించి టేబుల్ మీద గుద్దుతూ "నువ్వుండగా నేను చస్తే ఆ ప్రాజక్టు గురించి మాట్లాడను. మీరంతా వెళ్ళొచ్చు'' అన్నాడు సెక్షన్ హెడ్‌వైపు చూస్తూ. అందరూ తలలు వంచుకుని గది లోంచి ఇవతలికి వచ్చేశారు.

అందరికీ అతని ప్రవర్తన చాలా అసమంజసంగావుందని అనిపించింది. కానీ ఒక్కరూ ఆ మాటపైకి అనలేదు. ఒకళ్ళిద్దరుమాత్రం సాయంకాలం వనజ ఇంటికి వెళ్ళి బాగా



సైన్సు మాస్టారు:




పురెక్కించారు? "ఏమైనా సరే, మీరు ఊరు కుంటే లాభంలేదు వనజగారూ, ఈ గౌరీ శంకర్ తిక్క కుదర్చవలసిందే. మీరు సారధి గారికి మరింత ఘాటుగా రాయండీసారి" అని సలహా ఇచ్చారు.

వనజకి గతమంతా మనస్సులో మెదిలింది. తను ఈ ఆఫీసులో చేరినతరవాత ఒక సంవత్సరం ఎంతో ఉత్సాహంగా గడిచింది. ఎంతో దీక్షగా మనస్ఫూర్తిగా పనిచేసేది. ప్రతి పనినీ శ్రద్ధతో గమనించి డైరెక్టర్ గౌరీ శంకర్ తనని అభినందించేవాడు. తనంత అదృష్టవంతురాలు లేదని మురిసిపోయింది. రెండో సంవత్సరంనుంచీ తనపాట్లు ప్రారంభ మయాయి. తనుచేసేపనిని మెచ్చుకోవటం మానేసి తనని మెచ్చుకోవటం మొదలు పెట్టాడు. మొదట్లో "ఈ చీర నీకు బాగుంద"నీ, "ఈ రంగులో మెరిసిపోతున్నావ"నీ అంటూ కామెంట్ చేసేవాడు. రెండు మూడు సార్లు స్త్రీ సహజంగా సిగ్గుపడింది. తరవాత తరవాత అర్థంచేసుకుని తీక్షణంగాచూసి తల వంచుకునేది. అటువంటి ధోరణి తనకి నచ్చదన్నభావం కళ్ళల్లో సుస్పష్టంచేసింది. క్రమంగా అతనికి "చెయ్యివాటుతనం" ఆరంభమయింది. ఏ కాగితాలు ఇచ్చేటప్పుడో కావాలని చెయ్యి తగిలించటం మొదలు పెట్టాడు. ఎంత జాగ్రత్త పడినా ఎలాగో తగిలేచ్చేవాడు.

ఓరోజున పిలిచి, "నీతో ఒక విషయం ...ట్లాడాలి" అన్నాడు గంభీరంగా.

"ఏమిటి చెప్పండి" అంది వనజ ...మతగా.

"ఇక్కడకాదు. పర్సనల్ విషయం. ...ంకెక్కడయినా కలుసుకుందాం. నీ కెప్పుడు ...లవుతుందో చెప్పు" అన్నాడు.

వనజ గుండె దడదడలాడింది. అదే ...ంకేతంగా తీసుకుని, ధైర్యం కూడదీసుకుని ...నాతో అంత రహస్యంగా మాట్లాడవలసిన ...మున్నాయ్? మాట్లాడేదేమో ఇక్కడే ...ాట్లాడండి" అంది.

ఈలోపల ఎప్పుడు చెయ్యి ముందుకు ...చాడో తెలియదు. హఠాత్తుగా వనజ వేళ్ల...ద అతనివేళ్ళు స్పృశించాయి. షాక్ కొట్టి...ట్లు వెనక్కి లాక్కుని కుర్చీలోంచి ...ంది. "క్షమించండి మీరనుకునేరకం మని...ంకాదు నేను" అని చరచరా ఇవతలి ...చ్చేసింది.

అప్పటినుంచి మొదలైంది గౌరీశంకర్‌కి ...ుజంటే మంట. ప్రతిపనినీ ప్రత్యేకంగా పరి...ంచి విమర్శించటం మొదలుపెట్టాడు. వనజకి ...క్కొక్కప్పుడు రాజీనామా ఇవ్వాలన్నంత ...వేకం కలిగేది. కానీ, తనమీద ఆధారపడ్డ ...నీ తమ్ముణ్ణీ తలుచుకుని దుఃఖాన్ని దిగ...ంగుకుని పనిలో నిమగ్నమయేది. ఒకోసారి ...ని తానే సమాధాన పరుచుకునేది—ఆడ...ంకి ఎక్కడికి వెళ్ళినా ఇంతే కదా— ఈ ...ంకారి కాకపోతే మరొక అధికారి! ఆత్మ రక్షణ చేసుకోగల స్తోమత, ఎక్కడయినా సర్దుకుపోగల తత్త్వం ఉండాలిగాని, ఆఫీసు మారినంత మాత్రాన మనుషుల నైజ గుణాలు మారుతాయా—అనుకుని ఒక విధమయిన నిర్లిప్తత అలవరచుకుంది. అయిదు సంవత్సరాలు అలాగే గడిపింది.

ప్రమోషన్ రావలసిన సమయం ఆసన్నమైంది. సీనియర్ పోస్టులు రెండు కొత్తగా ఏర్పడ్డాయి. అడ్వర్ టైజ్ చేశారు. మొదటిసారి తనూ మరి కొందరితోపాటు అప్లై చేసింది. ఇంటర్‌వ్యూలో తను నెగ్గలేదు. పైనుంచి ఎవరో కొత్త మనిషిని సెలెక్ట్ చేశారు. కొంచెం బాధపడి ఊరుకుంది. రెండో పోస్టుకి ఎడ్వర్‌టైజ్ చేసినప్పుడు తను అంతగా పట్టించుకోలేదు. ఇక ఆఖరి రోజున గౌరీశంకర్ ప్రత్యేకంగా వనజను పిలిచి "నువ్వు అప్లై చెయ్యలేదేం?" అని అడిగాడు. వనజ మాట్లాడకుండా తల వంచుంది.

"మాట్లాడవేం? అప్లై చెయ్యమని కూడా బ్రతిమాలించుకోవాలా." అన్నాడు. గొంతు సౌమ్యంగానే ఉంది. అతన్ని ఎలా అర్థం చేసుకోవాలో తెలియక మౌనం దాల్చింది. "ఇవాళ సాయంకాలం లోపుగా అప్లికేషన్ నా చేతికియ్యి. నీ సెక్షన్ వర్క్ గురించి పుస్తకాలు క్షుణ్ణంగా చదువు. బాగా ప్రిపేరయి రావాలి ఇంటర్‌వ్యూకి. తరువాత నన్నని లాభం లేదు" అన్నాడు. సరేనని బుర్ర ఊపి బయట పడింది. అప్పటికే గుసగుసలు ఆరంభమయినాయి వనజ ఇంకా అప్లై చెయ్యలేదట అంటూ. ఎలాగో సాయంకాలంలోగా అప్లికేషను టైపు చేయించి ఇచ్చింది డైరెక్టర్‌కి. నెల్లాళ్లపాటు ఇంటర్‌వ్యూకి కష్టపడి తయారైంది.

ఇంటర్‌వ్యూలో ఒకాయన మొదట అడిగాడు "ఏ సెక్షన్లో పని చేస్తున్నావ్" అని. చెప్పింది. ఎన్నాళ్ళ నుంచి పని చేస్తున్నావని అడిగాడు. "ఆరేళ్ళ నుంచి" అని చెప్పింది. అంతలో డైరెక్టర్ గౌరీశంకర్ అందుకుని ఫలానా ప్రాజెక్ట్ ప్రారంభించటంలో గల ఉద్దేశాలేమిటి అని అడిగాడు. తన సెక్షన్‌కి సంబంధించిన ప్రశ్నకాదది. అయినా, వనజ కొంత కని విని యెరుగున్న విషయాలను జ్ఞాపకం చేసుకొని కొంచెం తడుముకుంటూ చెప్పింది.

"ఏ ప్రోసెస్ ప్రకారం వేస్టేజ్ తక్కు-


వవుతుంది?'' అని అడిగాడు ఆ ప్రోజ
గురించే. వనజ జవాబు చెప్పలేకపోయిం
''ఆరు సంవత్సరాల నుంచీ ఇక్కడ ప
చేస్తున్నావు. నీ చుట్టూ ఏం జరుగుతుం
తెలుసుకోవాలనే కుతూహలంకూడా నీ
లేదన్న మాట'' అన్నాడు గౌరీశంకర్
సనగా. వనజ ఏదో చెప్పబోయేలోపలే ''ఇ
నువ్వెళ్లొచ్చు'' అన్నాడు. నమ్మలేనట్లు
తక్కిన సెలక్షన్ బోర్డ్ మెంబర్స్ వై
చూసింది వనజ. వాళ్లు గౌరీశంకర్ వై
చూశారు; అతను ''ఊఁ'' అన్నాడు—ఇం
వెళ్ళవేం—అన్నట్లుగా.

వనజకి కళ్ళ నీళ్ళ పర్యంతమయింది. త
సెక్షన్ వర్క్ గురించి ఒక్క ప్రశ్నకూ
వెయ్యలేదు. తన అనుభవంతో సంపా
దించిన విజ్ఞానాన్ని ప్రదర్శించటానికి రవం
అవకాశంకూడా ఇవ్వలేదనిపించింది. ఊ
కున్న దాన్ని పిలిచి అప్లై చెయ్యమ
సెక్షన్ వర్క్ గురించి పుస్తకాలు చదవమ
ప్రత్యేకం సలహా ఇచ్చిన పెద్దమను
ఇంటర్వ్యూలో అలా కర్కశంగా ఎందు
ప్రవర్తించారో అర్థం కాలేదామెకి. ఏ
అన్యాయం జరిగిందని మాత్రం మనస
మూలిగింది. ఆ రాత్రి అన్నం సయించలేద
తల్లి ఎంత బ్రతిమాలినా భోజనానికి లేవలేద
చివరికి తమ్ముడు వచ్చి ''అక్కా నువ్వు తిన
పోతే నేనూ తినను'' అని దీనంగా మొహ
పెడితే కళ్ళ నీళ్లు తిరిగి వాడికోసం పీట మీ
కూర్చుని ఏవో నాలుగు మెతుకులు నోట్లో
తోసింది.

మర్నాడు ఆఫీసులో అందరూ అ
కుంటూంటే అప్పుడర్థమయింది, తనకి
గిన అన్యాయం ఏమిటో. గౌరీశంకర్ త
కులం వాణ్ణి, తనకి కావలసిన వాణ్ణి ప్రమో
చెయ్యటం కోసం వనజని కావాలనే ఇంట
ర్వ్యూలో చిన్న చూపు చూశాడనీ, బో
మెంబర్స్‌కి ముందుగానే హింటిచ్చాడనీ అం
గుసగుసలాడు కొన్నారు. ''ఏడు కొండ
వాడా, నేనేం పాపం చేశానని నాకీశిక్ష విధి
చావు!'' అని వాపోయింది వనజ.

ఇద్దరు కొలీగ్స్ సాయంకాలం వన
ఇంటికొచ్చి అయాచితంగా సలహా ఇచ్చార
''మీరు ఊరుకోకండి. మీకు జరిగినది అ
రాలా అన్యాయం డైరెక్టర్ జనరల్‌కి అ
పెట్టుకోండి. ఈగౌరీశంకర్ గిర అంతా అ

సైన్స్ మాస్టారు:




గుతుంది'' అన్నారు.

''ఎందుకొచ్చిన గొడవలెండి. ఏదో నా కర్మ! నాకు ప్రమోషనొచ్చే రాతలేదు. ఆయన మాత్రం ఏం చేస్తాడు!'' అంది వనజ విరక్తిగా.

''మీరలా సన్యసిస్తే లాభంలేదు వనజ గారూ. ఇవాళ మీకు జరిగింది అన్యాయం. రేపు మాకు జరుగుతుంది. మొగ్గలోనే తుంచాలి చీడ పడితే. గౌరీశంకర్ మీకు అన్యాయం చేశాడు. మీరు మీ కర్మ అనుకుంటే లాభంలేదు. క్రియా పూర్వకంగా మీర తనికి పాఠం నేర్పాలి'' అన్నారు వాళ్లు. అని, వాళ్లే ఏమేం రాయాలో కూడా చెప్పి డైరెక్టర్ జనరల్‌కి వనజ చేత అర్జీ పెట్టించారు. కాపీ డైరెక్టర్‌కి వెళ్ళింది.


అప్పటినుంచి మొదలైంది డైరెక్టర్‌తో ప్రచ్ఛన్న యుద్ధం. అదంతా మనస్సులో మెదిలింది వనజకి. డైరెక్టర్ తన సెక్షన్ వాళ్ళందర్నీ కొత్త ప్రాజక్ట్ చర్చించటానికి పిలిచి తన్నొక్కర్తెనీ వెళ్ళి పొమ్మనగానే వనజ మనస్సు కుతకుతలాడింది ప్రతీకక్షతో. ఈ సంగతంతా పూసగుచ్చినట్టు డైరెక్టర్ జనరల్ సారథికి రాసింది. క్రిందటిసారి తను ఆయన్ని కలుసుకున్నప్పటి నుంచి నలుగురి ముందూ తన గురించి ఉచ్చరించరాని నీచమయిన మాటలు మాట్లాడుతున్నారనీ, తనతో కలిసి మెలసి తిరగొద్దని తన కొలీగ్స్ అందరికీ నూరిపోస్తున్నారనీ, ప్రతి విషయంలోనూ తనని ప్రత్యేకంగా కించపరుస్తున్నారనే, ఈ చిత్రహింసని అరికట్టవలసిందనీ, లేకుంటే తను ప్రాణ త్యాగం చెయ్యవలసి వస్తుందనీ అందుకు బాధ్యత ఎవరిదో తను వివరించనక్కర్లేదనీ ఘాటుగా రాసింది.

సారథి ఈసారి గౌరీశంకర్‌ని పిలిపించి, ''ఏమిటయ్యా ఇదంతా? ఆ వనజంటే మీకెందుకీ కక్ష'' అన్నాడు నవ్వుతూనే. గౌరీశంకర్ కూడా అదేదో జోక్ అయినట్లుగా పకపకా నవ్వేసి ''ఏమిటండీ, మీరుకూడా అదే మాటంటారు! అధికారుల మన్న తరువాత ఇలాంటి వాళ్లెంత మందినో ఎదుర్కోవాల్సి వస్తుంది. చాకులాంటి యువకుల్ని సంస్థలోకి తీసుకురావాలనీ, సంస్థని వృద్ధి చెయ్యాలనీ, దేశ సౌభాగ్యానికి పాటుపడాలనీ మీరే ఉపన్యసిస్తుంటారు కదా! వనజలాంటి మొద్దమ్మల్ని పైకి తీసుకొచ్చి బాధ్యత లప్పగిస్తే ఇంక పనులేం సాగుతాయి ముందుకి!'' అన్నాడు.

''నేనా అమ్మాయితో మాట్లాడి చూశాను బుద్ధిమంతురాలిలాగే వుంది. తెలివైనదానిలాగే తోచింది'' అన్నాడు. సారథి గౌరీశంకర్ మాటల్ని నమ్మలేనట్లు ముఖంపెట్టి.

''ఆఁ పై మెరుగులు చూసి మోసపోకూడదండీ. కాకపోయినా, ప్రతి చిన్న విషయానికీ నన్ను కాదని మీదగ్గరికి పరుగెత్తుకొస్తూంటే ఇహ నా ఆఫీసులో క్రమశిక్షణ ఏముంటుంది? నా సంస్థకి మంచేదో చెడేదో నాకా మాత్రం తెలియదా!'' అన్నాడు గౌరీశంకర్ బింకంగా.

సైన్స్ మాస్టారు:




నిప్పు లేకపోతే పొగ ఎందుకొస్తుంది - అని మనస్సులో అనుకుని, సారధి పైకి మాత్రం "ఏమైనా ఇకముందైనా ఇలాంటివి జరక్కుండా చూసుకోండి గౌరీశంకర్" అని మర్యాదగా మందలించి ఊరుకున్నాడు.

వనజని పిలిపించి ఆ అమ్మాయికి కూడా కొంత ఉపదేశం చేశాడు సారధి. "అమ్మాయ్, అధికారి అన్నతరవాత కొన్ని నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుంది. సంస్థ మంచీ చెడూ ఆలోచించి. అందులో ఎవరికో ఒకరికి ఎప్పుడో ఒకప్పుడు అన్యాయం జరిగినట్లు అనిపించక మానదు. కొంచెం అర్థంచేసుకోవటానికి ప్రయత్నించు. గౌరీశంకర్‌కి నీమీద ఏదో ప్రత్యేకమయిన కక్ష ఉందని భ్రమించి అనవసరంగా మనస్సు కలుషితం చేసుకోకు. నీ సామర్థ్యమే దెబ్బతింటుంది. శ్రద్ధగా నీ పని నువ్వు చూసుకో. నీకే విధమయిన అన్యాయం జరక్కుండా నేను చూస్తాను." అని అప్పటికి అభయమిచ్చి పంపించాడు డైరెక్టర్ జనరల్.

ఆరు నెలలు కాస్త ప్రశాంతంగా జరిగిపోయాయి. గౌరీశంకర్ కాస్త ఒళ్ళు దగ్గర పెట్టుకుని, నోరు కట్టుకుని, వనజని పట్టించుకోనట్లు నిర్లక్ష్యంగా మాత్రం ఉంటూ వచ్చాడు. ఈ లోపల ప్రసాద్ అనే అతను స్వంతంగా స్కాలర్‌షిప్ సంపాదించి జర్మనీ వెళ్ళాడు ట్రెయినింగ్‌కోసం. అతను జర్మనీ నుంచి రాసిన ఉత్తరాలుచూసి అతనుచేస్తున్న కృషికి గౌరీశంకర్ ముగ్ధుడైపోయి అందరి

ోనూ ప్రసాద్ గురించి గర్వంగా చెప్పటం ముదలుపెట్టాడు. అతను జర్మనీనుంచి తిరిగి ్చ్చినప్పటినుంచీ, అతను వనజ తోటివాడే ుయినా అతన్ని సీనియర్ ఆఫీసర్‌లాగ ూడటం ఆరంభించాడు గౌరీశంకర్.

కొద్ది రోజులకే ఒక సీనియర్ ఆఫీసర్ ెండు నెలలు సెలవు పెట్టాడు. ఆ సెలవు ుమయంలో ప్రసాద్‌ని ప్రమోట్ చేసి అతన్ని ెక్షన్ హెడ్‌గా చెయ్యాలని గౌరీశంకర్ ులోచించాడు. ఇలా జరగొచ్చునని ముందు ానే ఊహించి వనజ శ్రేయోభిలాషులు వన కి సలహా ఇచ్చారు. డైరెక్టర్ జనరల్‌కి ుందుగానే అర్జీ పెట్టుకోమని. తన సీనియా టీని గుర్తించి, ఈ లీవ్ వేకెన్సీలో తనని పమోట్ చెయ్యవలసిందిగా అర్జీ పెట్టుకుంది నజ డైరెక్టర్ జనరల్‌కి. డైరెక్టర్‌కి కాపీ ంపించింది.

గౌరీశంకర్ ఇప్పుడు ఇరకాటంలో డ్డాడు. ఈ సమయంలో దానిమాట నెగ్గింంటే ఇక దానికి పట్టపగ్గాలుండవు. రూలు ుకారం లీవ్ వేకెన్సీలో వనజకే ప్రమోషను ావాలని తెలుసు, కానీ, ప్రసాద్ క్వాలిఫిషన్సు ముందర ఈ వనజ ఎందుకు పని ిస్తుంది? ఇటువంటి పరిశోధనా సంస్థల్లో ువు సంధ్యలూ తెలివి తేటలూ ముఖ్యం ని గాడిదలాగ పదేళ్ళు పనిచెయ్యటం ుధానంకాదు. ప్రసాదుకే ఇవ్వాలి. ఈ ుమోషన్ - అని గౌరీశంకర్ మనస్సు ూషించింది.

తన మనస్సులోని ఆరాటాన్ని తగ్గించుకోవటానికి ఇద్దరు ముగ్గురు వందిమాగధుల్ని పిలిచి సంప్రదించాడు. ఈ విషయమై. అందరికీ మనస్సుల్లో వనజకే రావటం న్యాయం అనిపించినా, ఉన్నమాట అని డైరెక్టర్‌కి అయిష్టత కలిగించటానికి జంకి నోరెత్త లేదు. ఒకతను కొంచెం ధైర్యంచేసి, విషయాన్ని ఎంతో తేలిగ్గా కొట్టిపారేస్తున్నట్లు పోజుపెట్టి "వెధవదిరెండు నెల్లేకదండీ, ఆవిడ మొహాన్ని పారేస్తే పోలే ఎందుకొచ్చిన గొడవ" అన్నాడు. మరొకతను అడ్డొచ్చి "అమ్మమ్మ! అలా అనుకోకోయ్! రేపొద్దున్న మరో అవకాశంవస్తే ఈ రెణ్ణెల్ల అనుభవమే ఆదుకుంటుంది. సీనియారిటీ లిస్టులో" అని విశదీకరించాడు. డైరెక్టర్ చిరునవ్వునవ్వాడు. అతని మేధాని బుర్రని మెచ్చుకుంటూ. చివరికి మూడో అతను మరింత ఆలోచించి "పోనీ కొన్నాళ్ళు నాన్చెయ్యండి ఆ తరవాత వేకెన్సీ ఫిలప్ చెయ్యాల్సిన అవసరం లేదు. పని సాగిపోతోంది. అని చెప్పొచ్చు." అన్నాడు.

ఈ సలహా బ్రహ్మాండంగా వుందనుకున్నాడు డైరెక్టర్- పాము చావకుండా, కర్ర విరక్కుండా! డైరెక్టర్ జనరల్ వచ్చే వారం అమెరికా వెడుతున్నాడు. మళ్ళీ మూడున్నెల్లదాకా రాడు. "ఈవారం రోజులూ మాట్లాడక ఊరుకుంటే సరి" అనుకున్నాడు. మనస్సులో బిక్కుబిక్కుమంటూనే వున్నా పైకి ఛాతీ విరుచుకున్నాడు తన తడాకా చూసుకోమన్నట్లు.

అమెరికా వెళ్ళేందుకు ముందురోజు గౌరీశంకర్‌ని కలుసుకోవటానికి స్వయంగా వచ్చాడు సారధి. గౌరీశంకర్ ఆయనకి అడుగులకి మడుగులొత్తుతూ సంస్థలో జరుగుతున్న కార్యక్రమాలన్నిటినీ చూపించాడు అన్ని సెక్షన్లలోకితీసుకువెళ్ళి. అక్కడ పని చేస్తున్న వాళ్ళందరితో సమయోచితంగా మాట్లాడాడు సారధి. వనజని చూడగానే "బావున్నావా వనజా?" అని ఆప్యాయంగా అడిగాడు. గౌరీశంకర్ ముఖం అప్రసన్నంగా మరోవైపుకి తిప్పుకున్నాడు.

ఆ మర్నాడు తన టేబుల్‌మీదికి వచ్చిన వుత్తరాన్ని చూసి నిర్ఘాంతపోయాడు గౌరీశంకర్. "శ్రీ జాకబ్ సెలవు తీసుకోవటం

వల్ల యేర్పడిన ఖాళీ జాగాలోకి కుమారి వనజని రూల్సు ప్రకారం ప్రమోట్ చెయ్యవలసింది'' అని డైరెక్టర్ జనరల్ డైరెక్టర్‌కి వుత్తరువు జారీ చేశాడు. గౌరీశంకర్ పళ్ళు పటపట నూరాడు. ''ఇల్లు అలగ్గానే పండుగైపోదు. నేనూ చూస్తాను దీని అంతేమిటో। ఇటువంటి సంస్థ స్వవిషయాల్లో కూడా డైరెక్టర్‌కి నిర్ణయాధికారం యెందుకు లేదో నేనూ తేల్చుకుంటాను. మినిస్టరు దాకా వెడతాను. అవసరమైతే ప్రధానమంత్రి దాకా వెడతాను'' అని శపథం తీసుకున్నాడు.

ఆఫీసు ఆర్డరు వనజ చేతికింకా అందకపోయినా ఆ వార్త అప్పుడే అందరికీ చేరిపోయింది. వనజని ఆఫీసులో అందరూ అభినందించారు గౌరీశంకర్ చూడకుండా। ఒకతను రహస్యంగా అన్నాడు ''ఇప్పుడు మన గౌరీశంకర్‌గారి ముఖం చూడాలి।'' అని. మరొకతను లేచి ''ఈయనగారు తనే సర్వాధికారిననీ. సృష్టికర్తననీ అనుకుంటాడు। తనేం చేసినా క్రిందివాళ్ళు నోరుమూసుకుని అనుభవించాలనుకుంటాడు. ఇప్పుడు తెలిసొస్తుంది- యెవరు కర్త। యెవరి కర్మ। యెవరి క్రియ।'' అన్నాడు వెటకారంగా.

ఈ లోపుగా డైరెక్టర్ పిలుస్తున్నాడని వనజకి కబురొచ్చింది. డైరెక్టర్ కోపప్పు మంటల్ని యెలా తట్టుకోవాలా అని ఆలోచిస్తూ వనజ బిక్కుబిక్కుమంటూ అతని గదిలోకి వెళ్ళింది. కాని ఆమె ఎదురుచూసినట్టుగా గౌరీశంకర్ చూపులు నిప్పులు కక్కటం లేదు. చాలా సౌమ్యంగా కనిపించాడు. కుర్చీలో కూర్చోమన్నాడు.

''వెల్! ఐ మస్ట్ కంగ్రాచ్యులేట్ యూ'' అన్నాడు. మరొకరన్నట్టయితే సంతోషంతో చిరునవ్వు నవ్వేదే. కాని అతని ఎదుట చిరునవ్వు నవ్వటానికి ఆమె పెదవులు నిరాకరించాయి. నమ్రతగా తలవంచుకుంది అతని మాటలికి.

''ఆ చేసేదేదో ఆయనతో చేసే బదులు నాతోనే చేస్తే సరిపోయేదికదా।'' అన్నాడు.

''ఏమిటి'' అంది నిర్ఘాంతపోతూ.

ప్రమోషన్ ఆర్డర్ కాగితాన్ని అందించటానికి చెయ్యి ముందుకి చాచాడు. అందుకోబోతూంటే ఆమెవేళ్ళని పట్టుకున్నాడు।

తక్షణం చెయ్యి కాలినట్టుగా వెనక్కిగుంజుకుని సీటులోంచి లేచి నిలబడింది. ఆర్డరు కాగితాన్ని తీసుకోకుండా "యూ క్రూక్" అని మనస్సులోనే బుసకొట్టి బయటికి వచ్చేసింది.

డైరెక్టర్ జనరల్ ఇచ్చిన ఆర్డరుని డైరెక్టర్ వనజకి అందజేస్తూంటే అతని ముఖం ముడుచుకుపోవటం చూసి విజయగర్వంతో మందస్మితంతో ఇవతలికి వస్తుందని చూస్తున్న కొలీగ్స్ వనజ ముఖాన్ని చూడగానే తెల్లబోయారు.

కోపంతో ఆమె ముఖం కందగడ్డలా అయింది. ఉబుకుతూన్న కన్నీళ్ళు కొలీగ్స్ కంటపడకుండా వనజ గబగబా క్లోక్ రూమ్‌లోకి వెళ్ళిపోయింది.

(ఈ కథ ''అంతర్జాతీయ స్త్రీల సంవత్సరానికి'' అంకితం।)